ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| శనివారం, ఏప్రిల్ 4, 2026 | సంపుటి - 22 | సంచిక 187 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం

- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎనఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు.

## మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

- భారత్ దాడులు చేస్తే
- బుద్ధి చెబుతామని హెచ్చరిక



## తెలంగానలో ఏం చేశారని కేరళం ప్రచారం వెళ్లారు

సిఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి విమర్శలు



## వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

- ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా
- తనిఖీల్లో అక్రమ లావాదేవీలు, లంచాలు గుర్తింపు
- భారీగా నగదు, నగలు, అనేక డాక్యుమెంట్లు స్వాధీనం



# మరో మూడు రోజులు పార్లమెంట్

- 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం
- మహిళా రిజర్వేషన్ , ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ



**న్యూఢిల్లీ,నినాదం:** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆరఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది.

▸▸తరువాయి 2లో..

# టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ అగ్రగామి

- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోందని సీఎం చెప్పారు.



## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

- పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం
- నిధులు సమకూర్చాలని సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్3(నినాదం):** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెలి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు.

▸▸తరువాయి 2లో..



# పశువుల సంత పాటదారుకు చింత..

- రోజులు గడుస్తున్నా చెల్లించని పాట పైకం
- మూడు అడుగులు ముందుకు.. నాలుగు అడగులు వెనక్కి
- 50 శాతమే కట్టడానికి పైరవీలు
- కుదరదంటున్న గ్రామపంచాయతీ
- డిపివో చెంతకు పైసల పంచాయతీ
- ఈసారి మేజర్ పంచాయతీకి తగ్గిన ఆదాయం

**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి, (నినాదం):** పశువుల సంత పాటదారు వెనుక ఉన్న వ్య(శ)క్తుల పరిస్థితి ఆశబారెడు.. అవగాహన అంగుళం అన్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే పాటపాడిన సొమ్ము కట్టడానికి మూడు అడుగులు ముందుకు..నాలుగు అడుగులు వెనక్కి వేస్తున్నారు. గ్రామ పంచాయతీ వారు వేలంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఖరారైన వేలంలో 80 శాతం డబ్బులు 48 గంటల వ్యవధిలో చెల్లించి గ్రామపంచాయతీ నుంచి అగ్రిమెంట్ చేయించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. 2026 – 27 సంవత్సరానికై ఇటీవల నిర్వహించిన వేలంలో 25 లక్షల 60 వేల రూపాయలకు పాట ఖరారైంది. ఇది గత సంవత్సరం కంటె సుమారు 5 లక్షలు తక్కువ. అయితే కొత్త పాటదారు తను అంత కట్టలేనని 50 శాతం మాత్రమే కడతానని మంకుపట్టు మీద ఉన్నట్లుగా తెలుస్తోంది. అలా కుదరదని చర్చ పంచాయతీ అధికారి తేల్చిచెప్పడంతో పైసలు తగ్గించి కట్టే పంచాయతీ చివరకు జిల్లా పంచాయతీ అధికారి చెంతకు చేరబోతున్నట్లు సమాచారం. అదే జరిగితే అక్కడి నుంచి వచ్చే లిఖితపూర్వక ఆదేశాలను బట్టి పశువుల సంత సంగతి తేలనుంది.

▸▸తరువాయి 2లో..

# రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ
- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా

రాజ్యసభలో ఆమఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు.

2

# కవిత పార్టీ టిఆర్ఎస్ అవుతుందా?

- పాతపార్టీతో కొత్తగా వస్తామనడంలో ఆంతర్యం
- రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఈ విషయమై చర్చ

**హైదరాబాద్,ఏప్రిల్3(నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో కవిత తెలవిగా అడుగులు వేస్తున్నట్లుగా ఉంది. టిఆరఎస్ పార్టీని పునరుద్ధరించుకోవడం ద్వారా రాజకీయంగా సులువుగా ప్రజల్లోకి వెళ్లడానికి మార్గం సుగమం చేసుకుంటున్నారని ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. కెసిఆర్ వదులుకున్న టిఆరఎస్‌నే సొంతం చేసుకుని తెలంగాణ శక్తిగా ఎదగాలని చూస్తున్నట్లు అర్థం అవుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆరఎస్) పేరు ఖాళీగా ఉందని.. దానిని ఎవరైనా వాడుకోవచ్చునని చెప్పారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్తామని పేర్కొన్నారు.

▸▸తరువాయి 2లో..



# బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

- బిజెపిలో రాముడి రాజకీయం
- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్

**మంచిర్యాల,ఏప్రిల్3(నినాదం):** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆరఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు.

▸▸2లో..



## పుదుచ్చేరిలో మోడీ భారీ రోడ్‌షో



ఎన్‌డిఎ అభ్యర్థుల తరపున ప్రచారం

జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్‌డిఎకు మద్దతు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుదుచ్చేరిలో శుక్రవారంనాడు భారీ రోడ్‌షో నిర్వహించారు.

2

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

- వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట
- అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడారు.

**గువాహటి, (నినాదం):** తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు.



## జిహెచ్‌ఎంసికి భారీగా పెరిగిన ఆదాయం

నిర్మాణ అనుమతులతో రూ.1,172.08 కోట్ల రాబడి




నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా జీహెచఎంసీకి ఆదాయం పెరిగింది. 2025`26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.1,172.08 కోట్ల ఆదాయం వచ్చినట్లు జీహెచఎంసీ అధికారులు వెల్లడించారు.

2

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

ఎక్స్ వేదికగా స్వాగతించిన సిఎం రేవంత్

ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు.

హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్`1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ `1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

ఇద్దరు అక్కడిక్కడే మృతి

9

**కరీంనగర్, నినాదం:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ `పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లై ఓవవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు.

# మునగాలపై పునర్విభజన ఆశలు?

**చారిత్రక మునగాలకి కొత్త నియోజకవర్గ హోదా డిమాండ్**

**కోదాడ పునర్వ్యవస్థీకరణపై మళ్లీ చర్చ**

**ప్రజా సేవల కోసం నియోజకవర్గ మార్పుల అవసరం**

**చరిత్ర--భౌగోళికత ఆధారంగా పునర్విభజన కోరుతూ డిమాండ్**


మునగాల సంస్థానం




**కోదాడ, ఏప్రిల్ 3(నినాదం):** నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మళ్లీ జాతీయ స్థాయిలో చర్చకు వస్తున్న ఈ కీలక సమయంలో, చారిత్రక ప్రాధాన్యం గల మునగాల కేంద్రంగా కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకు బలపడుతోంది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు ఈ అంశంపై తమ స్వరాన్ని గట్టిగా వినిపిస్తూ, మునగాల ప్రత్యేక గుర్తింపును దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నారు. చారిత్రకంగా మునగాల ప్రాంతం కాకతీయుల పాలన నుంచి రెడ్డి రాజుల కాలం వరకు విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రాంతం కోటలు, పురాతన నిర్మాణాలు, సాంస్కృతిక వారసత్వంతో ప్రసిద్ధి చెందింది. మునగాల కోట వంటి చారిత్రక కట్టడాలు ఈ ప్రాంత గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇలాంటి గొప్ప చరిత్ర ఉన్న ప్రాంతానికి ప్రత్యేక నియోజకవర్గం అవసరమని ప్రజలు వాదిస్తున్నారు.

**చరిత్ర చెబుతున్న మునగాల గొప్పతనం...**

మునగాల పరగణా చరిత్ర 13వ శతాబ్దానికి వెళ్తుంది. 1262 నుంచి 1326 వరకు కాకతీయుల పాలనలో అభివృద్ధి చెందిన ఈ ప్రాంతం, తరువాత రెడ్డి రాజుల ఆధీనంలో కొనసాగింది. అనంతరం నిజాం పాలనలోకి వెళ్లిన ఈ ప్రాంతం, 1766లో ఆంగ్లేయులకు అప్పగించబడింది. భారత స్వాతంత్ర్యానంతరం జరిగిన 1948 పోలీస్ యాక్షన్ తరువాత మునగాల పరగణా కృష్ణా జిల్లాలో కలిసింది. అయితే భౌగోళికంగా అనుసంధానం లేకపోవడంతో, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా 1959లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేర్చడం జరిగింది. ఈ చరిత్ర మునగాలకు ప్రత్యేక గుర్తింపునిస్తుంది.

**తెలంగాణ సంస్కృతికి నిలయం...**

మునగాల ప్రాంతం భౌగోళికంగా తెలంగాణ గ్రామాల మధ్యలో ఉండటంతో పాటు, స్థానికుల భాష, ఆచారాలు, సంప్రదాయాలు పూర్తిగా తెలంగాణ శైలిలోనే కొనసాగుతున్నాయి. రాష్ట్ర విభజన సమయంలో కూడా ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని మునగాల పరగణాను తెలంగాణలోనే కొనసాగించారు. ఇది కేవలం పరిపాలనా ప్రాంతం మాత్రమే కాకుండా, సామాజిక ఉద్యమాలకు కూడా పుట్టినిల్లు అనే గుర్తింపును కలిగి ఉంది. ప్రస్తుతం ఉన్న పరిపాలనా పరిస్థితులు ప్రస్తుతం మునగాల ప్రాంతం కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉంది. ఈ నియోజకవర్గంలో మునగాల, నడిగూడెం, మోతె, చిలుకూరు, కోదాడ,అనంతగిరి మండలాలు ఉన్నాయి. మేళ్లచెర్వు హుజూర్నగర్ పరిధిలో ఉండగా, పెన్పహడ్ సూర్యాపేట నియోజకవర్గంలో ఉంది. ఈ విభజన వల్ల పరిపాలనలో కొంత అసౌకర్యం, ప్రాంతీయ సమన్వయం లోపిస్తున్నదని స్థానికులు భావిస్తున్నారు....

**కొత్త నియోజకవర్గానికి ఉన్న అవకాశాలు...**

మునగాలను కేంద్రంగా తీసుకుని కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తే, మునగాలతో పాటు నడిగూడెం, మోతె, పెన్పహడ్ మండలాలను కలపవచ్చని ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ మార్పులతో ఓటర్ల సంఖ్య లక్షకు పైగా చేరే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక కోదాడ నియోజకవర్గం నుంచి ఈ మండలాలు వేరుచేస్తే, హుజూర్నగర్ పరిధిలోని మేళ్లచెర్వును కోదాడలో కలపాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పులతో అన్ని నియోజకవర్గాల్లో సమతౌల్యం సాధ్యమవుతుందని భావిస్తున్నారు.

**వికేంద్రీకరణకు దోహదం...**

ప్రజలకు పాలన మరింత చేరువ కావాలంటే వికేంద్రీకరణ అవసరం. మునగాల కేంద్రంగా కొత్త నియోజకవర్గం ఏర్పడితే, స్థానిక సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించడమే కాకుండా, అభివృద్ధి వేగవంతం అవుతుందని స్థానికులు ఆశిస్తున్నారు. అదే సమయంలో, కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న "లక్షకు పైగా ఓటర్లు ఉన్న నియోజకవర్గాల ఏర్పాటు" కూడా సాధ్యమవుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి....

**స్థానికుల ఆశలు -- నిర్ణయం ఎప్పుడు?**

చరిత్ర, సంస్కృతి, భౌగోళికత, జనాభా అంశాలను పరిగణనలోకి తీసుకుంటే మునగాలకు ప్రత్యేక నియోజకవర్గ హోదా ఇవ్వడం సమంజసం అని స్థానికులు అంటున్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ డిమాండ్, పునర్విభజన సమయంలో నెరవేరుతుందా అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మునగాల భవిష్యత్తును నిర్ణయించనుంది. స్థానికుల ఆశలు నెరవేరుతాయా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

**మునగాలకు నియోజకవర్గ హోదా ఇవ్వాలి**
**- పచ్చిపాల రామకృష్ణ**



మునగాల ప్రాంతానికి ఉన్న చారిత్రక, భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని దానిని ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ డిమాండ్ చేశారు. కాకతీయులు, రెడ్డి రాజులు పాలించిన చరిత్రతో పాటు తెలంగాణ సంస్కృతికి మునగాల నిలయమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కోదాడ పరిధిలో ఉన్న మునగాల, నడిగూడెం, మోతె మండలాలను కలిపితే కొత్త నియోజకవర్గానికి అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. మునగాలను నియోజకవర్గంగా చేస్తే పరిపాలన వికేంద్రీకరణకు దోహదం అవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
CIN : U65923KL2010PLC039179
రిజిస్టర్డ్ ఆఫీస్: 8/596, పద్మప్రభ భవనం, శ్రీరామ స్వామి ఆలయం సమీపంలో, చెర్పు-త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ 680567

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("ఎంఎహెచ్ఎఫ్ఎల్") వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు ప్రకారము** రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు *(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని వాస్తవంగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

| క్ర. సం | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా సంఖ్య/బ్రాంచ్ | తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవముగా స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | తాండ్ర సుగుణ & తాండ్ర అశోక్ / MHL00720039019/ వరంగల్ | నర్సంపేట రెవెన్యూ గ్రామం, నర్సంపేట, మండలం, వరంగల్ జిల్లా, P.O నర్సంపేట, వరంగల్, తెలంగాణ, పిన్: 506132 వార్డ్ నెం-6లో, 98.66 చదరపు గజాలు (లేదా) 82.49 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 347.71 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల ఏ.సి.సి రూఫ్ హౌస్, ఇంటి నెం.6-63/32A, ఖాళీ ప్రదేశంతో కలిపి యావదాస్తి. | 20.05.2025 & రూ. 735250/- | 28.03.2026 |

తేదీ: 04.04.2026
స్థలం: వరంగల్
సం/- అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి ఆయన పాల్గొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి చూపిన ధైర్యం, అంకిత భావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహనీయుల మార్గంలోనే మనదరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, యాదవ సంఘ జిల్లా అధ్యక్షులు మేకల సంపత్, మరియు సదానందం, సతీష్, యాదవ కురుమ సంఘ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన బిట్ల కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ శుక్రవారం బాధితుడిని కలిసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని అధైర్య పడకు అండగా ఉంటానని బాధితుడికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొన్నగంటి విష్ణు బిట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో ప్రొటోకాల్ ఉల్లంఘన ఆరోపణలు

**సర్పంచ్, అధికారుల తీరుపై ఉపసర్పంచ్ ఆగ్రహం**



**కోహెడ, ఏప్రిల్ 03 (నినాదం) :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ వివాదాస్పదంగా మారింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఆహ్వానించకుండా చెక్కులను పంపిణీ చేయడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాలకవర్గ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయాల్సి ఉండగా, వాటిని నిర్లక్ష్యంగా పంపిణీ చేశారని విమర్శించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందించాలని సూచించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని అన్నారు. గ్రామసభలో సమావేశం ముగిసిన అనంతరం ఉపసర్పంచ్కు మాట్లాడే అవకాశం ఇవ్వడం సరైంది కాదని, ఇది ప్రోటోకాల్ ఉల్లంఘనకే ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో ముందుగానే దరఖాస్తులు స్వీకరించాల్సి ఉండగా, గ్రామసభ తర్వాత తీసుకుంటామని చెప్పడం విచిత్రమని విమర్శించారు. అలాగే సంక్షేమ పథకాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించలేదని, కేవలం ఫోటోలు తీసి వాట్సాప్లో పెట్టడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై కూడా ఎలాంటి వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య డిమాండ్ చేశారు.

# డిప్యూటీ మేయర్ సునీల్ రావుకు యాదవ మహాసభ సత్కారం



**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్గా మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన యాదగిరి సునీల్ రావును అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సునీల్ రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండవేని ఐలయ్య యాదవ్, గుండవేని సత్తయ్య యాదవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 5న లయన్స్ జిల్లా పదవ వార్షిక కన్వెన్షన్



**కల్వకుర్తి, ఏప్రిల్ 3 (నినాదం) :** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఏ పదవ వార్షిక కన్వెన్షన్ ఏప్రిల్ 5వ తేదీన శంషాబాద్ లోని అతిథి కన్వెన్షన్ లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గవర్నర్ డా .గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరము చనిపోయిన లయన్ సభ్యులకు నివాళులర్పించే కార్యక్రమము ఉంటుంది. తదుపరి అన్ని క్లబ్బుల సర్వీస్ ఆక్టివిటీస్ల సమర్పణ కార్యక్రమం, బ్యానర్ ప్రజెంటేషన్ ఉంటుంది. తర్వాత ఇనాగరల్ సెషన్, బిజినెస్ సెస్సన్ ఉంటుందని, ఇందులో వచ్చే లయన్స్టిక్ సంవత్సరానికి కొత్త టీం ను ఎన్నుకోవడానికి ఎలక్షన్స్ ఉంటాయన్నారు. ఎలక్షన్ రిజల్ట్స్ వెల్లడించి కొత్త టీం తో వారి అంగీకార ఉపన్యాసాలు ఉంటాయని, గవర్నర్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ మగేష్ హాజరవుతారని, ప్రత్యేక అతిథులుగా లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ జి.బాబురావు, గ్యాట్ ఏరియా లీడర్ అర్. సునీల్ కుమార్ లు హాజరవుతున్నారని జిల్లా ముఖ్య సలహాదారు పిడిజి జి. చెన్న కిషన్ రెడ్డి చెప్పారు. ఈ పదవ జిల్లా కన్వెన్షన్ కు చైర్మన్ గా మల్టిపుల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ లయన్ సందడి నరేందర్ రెడ్డి, కో చైర్మన్గా మాజీ జిల్లా గవర్నర్ జూలూరి రఘు, కార్యదర్శిగా శరత్ చంద్ర బాబు, కోశాధికారిగా ఎం.వి.చారి, జాయింట్ సెక్రటరీగా హరిదర్శన్ సాలికే ,కోఆర్డినేటర్ గా పి. రమేష్ చంద్రబాబు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య, జిల్లా క్యాబినెట్ కోశాధికారి బి.ఆర్. రామ్ రెడ్డి, రీజియన్ చైర్పర్సన్ సంపతి జనార్ధన్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, కోశాధికారి జి. శ్రీనివాస్ రెడ్డి,పిఆర్ఓ ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో..

# దొడ్డి కొమురయ్య పాత్ర కీలకం





**మంత్రి దామోదర రాజనర్సింహ**

**దొడ్డి కొమరయ్య ఆశయాల స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి**

**కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 3 (నినాదం):** దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమరయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య వంటి మహనీయుల ఆశయాలను సాకారం చేయడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాంది పలికిన అమరవీరుడు, రైతాంగ గళంగా నిలిచిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగదాంపల్లిలో ఆధునిక ఐమాక్స్ లైట్లు ప్రారంభం



**సిద్దిపేట, ఏప్రిల్03 (నినాదం):** పట్టణంలోని 3వ వార్డ్ రంగదాంపల్లి ఆధునిక ఐమాక్స్ లైట్లను సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవెరుగు మంజుల రాజనర్సు స్థానిక కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం వారు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి దిశగా మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వీధుల్లో వెలుతురు సమస్యలు లేకుండా ఉండేందుకు, ప్రజలు భద్రంగా సంచరించేలా ఈ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి సదుపాయాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ లైట్ల ఏర్పాటుతో సంతోషం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కనకయ్య ,దబ్బేట శ్రీనివాస్, ఆంజనేయులు,దుర్గారెడ్డి, రమేష్, హరీష్,మహేష్, వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదల సొంతింటి కల సాకారం

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 3 (నినాదం):** ప్రతి పేదవారికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రజల కలలు నెరవేరుతున్నాయని కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్త పల్లి గ్రామానికి చెందిన సట్ల వీరస్వామి, వరమ్మల ఇందిరమ్మ ఇంటిని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదవారికి గృహావసరం తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు.

రెండో విడతలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లభించడం ద్వారా పేదవారి సొంత ఇంటి కల సాకారం అవుతుందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని ఎనిమిదో వార్డులో తొలి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని ఆ వార్డు సభ్యుడు నడిగోటి నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సట్ల వీరస్వామి, వరమ్మ దంపతులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సాయి నగర్ గ్రామ సర్పంచ్ మేకల వెంకన్న, నాయకులు పత్తిపాక కొమురెల్లి, శిఖ ప్రభాకర్, బాబు, సురేష్, ప్రశాంత్, ఐలయ్య, సదానందం, వీరన్న, నరేష్, రాజేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నాను పరామర్శించిన ఏనుగుల రాకేష్



**దమ్మపేట, ఏప్రిల్ 3(నినాదం):** బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా మాతృమూర్తి జానీబీ కొద్దిరోజుల క్రితం స్వర్గస్థులు అయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఏకనామిస్ట్ ఏనుగుల రాకేష్, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం పార్టీ నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డ్ మెంబర్లు దారా రాము, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, కాసిని శ్రీను, బుడే, మద్దెల పుల్లారావు, సున్నం శ్రీను, వెలుగోటి మహేష్,సాయి, దండాబత్తుల కాంతారావు, కోళ్ళు శేఖర్, బెక్కం వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి మధు, తదితరులు ఉన్నారు.

# ముత్తారంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**వైఈఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు.. పాస్టర్ల సందేశాలు**



**భీమదేవరపల్లి మార్చి 3 (నినాదం):** భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలోని వైఈఎం చర్చిలో గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించగా, గ్రామంలోని క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై యేసు క్రీస్తు శిలువ వేయబడిన దినాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రా, మాసిలామణి ప్రసంగిస్తూ యేసు క్రీస్తు మానవాళి పాప విమోచన కోసం తన ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఆయన చూపిన ప్రేమ, క్షమ, త్యాగం మార్గం ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు క్రైస్తవ బోధనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా విశ్వాసులు నిశ్శబ్దంగా ప్రార్థనలు చేస్తూ, ఉపవాస దీక్షలు పాటించారు. యేసు క్రీస్తు శిలువ బాధలను స్మరించుకుంటూ ప్రత్యేక కీర్తనలు పాడారు. చర్చిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని ప్రార్థనలు చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి భావంతో ప్రశాంతంగా కొనసాగింది.



నినాదం
నిఖార్సైన జర్నలిజం



# అంజన్నా.. ఇదేందన్నా..!

ప్రసాదం కరువు.. పర్యవేక్షణ బరువు
కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల తండ్లాట
లడ్డు ప్రసాదం కోసం భక్తుల ఆందోళన
చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో అసౌకర్యాలు





**జగిత్యాల, ప్రతినిధి ఏప్రిల్3 (నినాదం) :** కొండగట్టు అంజన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలి . జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మూడు రోజుల నుంచి చెబుతున్న మాట ఇదే... జయంతి ఉత్సవాల మొదటి రోజున వేసిన పందిరి కూలింది.. సిబ్బందికి భక్తులకు గాయాలయ్యాయి. రెండవ రోజు జయంతి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన చేసిన కలెక్టర్ స్వాములకు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ సూచనలు ఆలయ సిబ్బంది అధికారులు పెడచెవిన పెట్టినట్లు స్పష్టంగా కనిపించింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అనేక అవస్థలు పడ్డారు. చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం జిల్లా అధికారులు వారం రోజుల ముందు నుంచే ఆర్డీఓ దగ్గర నుంచి మంది మార్బలం జిల్లా కలెక్టర్ వెంట ఆలయ పరిసరాల పూర్తిగా తిరిగి 24 ఫోటోలు ఓ ప్రెస్ నోటు విడుదల చేశారు. రెండో రోజు కూడా ఇదే తంతు.. అధికార గణమంతా ఆగమేఘాల మీద పనులు చకచకా చక్కబెట్టినట్లు భక్తులు రావడమే తరువాయన్నంత బిల్డప్ ఇచ్చారు. తీరా చూస్తే అంజన్న భక్తునికి అనేక కష్టాలు అసౌకర్యాలు స్వాగతం పలికాయి. మాలవిరమణ కేశఖండనం తదితర కార్యక్రమాల వద్ద విచ్చలవిడి అవినీతి టిక్కెట్ తో పాటు చేతిలో పెడితేనే పని పూర్తయ్యే పరిస్థితి దాపురించింది . పట్టించుకునే దిక్కు దివానం లేదు.



ఆలయ అధికారులు వ్యాపారం చేయడంలో చూపిన శ్రద్ధ లడ్డు ప్రసాదం అందించడంలో విఫల మయ్యారు. లడ్డు ప్రసాదం కోసం ఆంజనేయ స్వామి భక్తులు ఓపిక నశించి ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్న హనుమాన్ జయంతికి ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారు. భక్తుల రద్దీకి అనుకూలంగా లడ్డు ప్రసాదం తయారుచేసి ఆలయానికి ఆదాయం సమకూర్చాల్సిన అధికారులు సిబ్బంది లడ్డు పులిహోర కోసం భక్తులు ధర్నా చేసే పరిస్థితికి దిగజార్చారు. ఇదే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్ల ఉన్నతాధికారుల పని ఫలితం.

**అమర్యాద...దురుసు ప్రవర్తన..!**

కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం భక్తులకు మహిమాన్విత పుణ్యక్షేత్రం. ఆలయాల్లో విధులు నిర్వహించే అధికారులు భక్తులను మానసికంగా దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని భక్తులు విమర్శిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి ప్రతి నెల అడ్డగోలు జీతాలు తీసుకుంటూ ఒక్క క్రతువును ఓపికతో నిర్వహించలేని ఆలయ అధికారుల పనితీరును విమర్శల పాలు చేసిందనే చర్చ నడుస్తుంది. కొండగట్టు దేవస్థానం ప్రతిష్టకు ఇబ్బంది కలిగే విధంగా అధికారులు ప్రవర్తించడం విచారకరం. ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి సుదూర ప్రాంతాల నుంచి ఆలయ ప్రాంగణానికి వచ్చిన భక్తులను మర్యాదపూర్వకంగా పలకరించక పోయినా పర్వాలేదు కానీ కించపరిచే విధంగా వ్యవహరించడం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని అంజన్న భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**పర్యవేక్షణ సంగతి దేవుడెరుగు ప్రసాదం ఏది..?**

లడ్డు ప్రసాద్ అని టికెట్ చింపి చేతులు పెట్టిన కవర్లో ఉన్న లడ్డు చేతిలోకి రావాలంటే గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు ఏం పర్యవేక్షణ చేశారో.. ఆలయ అధికారులు ఏం పాటించారో కళ్లగట్టినట్టు కనబడింది. ఏడాదికోసారి వచ్చే చిన్న హనుమాన్ జయంతి గ్రతువును జిల్లా అధికార యంత్రం కలిసి భక్తులకు అసౌకర్యాలు నెత్తిన పెట్టారనేది భక్తులు చెబుతున్న పరిస్థితి.

# అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**చింతపల్లి, ఏప్రిల్ 3 (నినాదం) :** మండలంలోని మదనాపురం గ్రామంలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయం పుష్పాలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించబడగా, ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని పుణ్య ఫలాలను పొందారు. కళ్యాణ మహోత్సవానికి ముందుగా అర్చకులు రవికుమార్, సీతారాములు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, స్వామివారిని అలంకరించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ, వేదఘోషల మధ్య స్వామివారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా కళ్యాణ ఘట్టం ఎంతో భక్తిమయ వాతావరణంలో సాగి, భక్తులు హారతులు ఇచ్చి, “గోవిందా గోవిందా” నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ వేడుకల్లో ఈ ఓ. శేఖర్, శ్రీనివాస్ లు పాల్గొని స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. దేవాలయ చైర్మెన్ దేరంగుల మహేష్, వెంకటేశ్వరీ దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమం అద్భుతంగా నిర్వహించబడింది. సర్పంచ్ జంగిటీ విజయ లక్ష్మి, శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొంది స్తాయని, సంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ ఆదేపు శేఖర్, వార్డు సభ్యులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ జంగిటి నరసింహా, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీ స్సులు పొందారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టి అన్నదానం నిర్వహించారు. గ్రామ మంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తి పరవశ ంతో నిండిపోయింది. ఈ బ్రహ్మోత్స వాలు గ్రామానికి ఆధ్యాత్మి క కాంతిని తీసుకువచ్చాయని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈనెల 6న జరగనున్న స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ కోరారు.

# ఆధారం అవుతారనుకున్న కొడుకులే.. ఆదరించని దుస్థితి!



**కోదాడ,ఏప్రిల్ 3(నినాదం):** జీవితాంతం పిల్లల కోసమే కష్టపడి, కడుపునిండా అన్నం పెట్టి, కంటికి రెప్పలా చూసుకున్న తల్లికి... చివరికి ఒక ముద్ద అన్నం కూడా దక్కని పరిస్థితి. ఇది కథ కాదు... మన సమాజంలోనే జరుగుతున్న కఠిన వాస్తవం. సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన 95 ఏళ్ల నల్లగంతుల వెంకమ్మ జీవితం ఇప్పుడు ఓ నిరాశ్రయ గాథగా మారింది. భర్త మరణించిన తర్వాత, “మేమున్నాం” అని ధైర్యం చెప్పిన ముగ్గురు కుమా రులే ఇప్పుడు ఆమెకు దూరమయ్యారు. తల్లి పేరుమీద ఉన్న మూడు ఎకరాల భూమిని “మేమే చూసుకుంటాం” అన్న నమ్మకంతో వారి పేర్లకు రాయించుకున్న కొడుకులు... ఆ తర్వాత ఆమెను పూర్తిగా మరచిపోయారు. అప్పటి వరకు ఇంటి నిండా నవ్వులు పూయించిన తల్లి, ఇప్పుడు ఒక మూలన కూర్చొని బుక్కెడు అన్నం కోసం ఎదురుచూస్తోంది. రోజులు గడుస్తున్నా... ఆవిడ కళ్లల్లో ఒక్కటే ప్రశ్న.. “నేను పెంచిన వాళ్లే కదా... నా కోసం ఒక్క ముద్ద అన్నం పెట్టలేరా?” ఇటీవల ప్రమాదవశాత్తు పడిపోవడంతో నడుము గాయపడిన వెంకమ్మ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కూతురు దగ్గరకు తీసుకెళ్లినా, ఆమె ఆర్థిక పరిస్థితి కూడా బలంగా లేకపోవడంతో తల్లిని చూసుకోవడం కష్టంగా మారింది. ఈ విషయం తెలిసిన గ్రామస్థులు స్పందించి అధికారులను ఆశ్రయించారు. ఆర్డీఓ జోక్యం చేసుకుని కుమారులకు నెలకు కొంత మొత్తాన్ని ఇవ్వాలని ఆదేశించినా... ఆ ఆదేశాలు కూడా గాలిలో కలిసిపోయాయి. ఇప్పుడు వెంకమ్మ కోరేది పెద్దగా ఏమీ కాదు.. “కడుపు నిండా ఒక ముద్ద అన్నం... కొడుకుల ప్రేమలో ఒక చుక్క ఆదరణ...”ఆమె కన్నీళ్లు కేవలం ఒక కుటుంబ కథ కాదు... మన సమాజానికి అద్దం పట్టే బాధాకర నిజం. తల్లిదండ్రులను చూసుకోవడం బాధ్యత మాత్రమే కాదు... అది మనిషితనానికి అసలు పరీక్ష అని ఈ ఘటన మళ్లీ గుర్తుచేస్తోంది.

# మీసేవ సేవలకు బ్రేక్..

కోదాడ పట్టణంలో 8 కేంద్రాలు మూసివేత
ఆర్ను మండలాల్లో సేవలు నిలిచివేత




**కోదాడ, ఏప్రిల్3 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాలు తాత్కాలికంగా బంద్ అయ్యాయి. సర్వర్ నిర్వహణ సాంకేతిక అప్‌డేషన్ పనుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సేవలు తిరిగి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి పునః ప్రారం భం కానున్నాయి. కోదాడ పట్టణంలో మాత్రమే మొత్తం 8 మీసేవ కేంద్రాలు పనిచేస్తుండగా, ప్రస్తుతం అవన్నీ పూర్తిగా మూసివేయబడ్డాయి. అంతేకాకుండా, నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల్లో కూడా మీసేవ సేవలు నిలిచిపోయాయి. దీంతో పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఎక్కడా సేవలు అందుబాటులో లేని పరి స్థితి ఏర్పడింది. మీసేవ కేంద్రాల ద్వారా అందించే ఆదా య, కుల, నివాస ధృవపత్రాలు, పుట్టిన తేదీ, మరణ ధృవ పత్రాలు, ఆధార్ అప్డేట్లు, పింఛన్ సేవలు, రేషన్ కార్డు సవరణలు వంటి అనేక కీలక సేవలు పూర్తిగా ఆగిపోయాయి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులు అత్యవసర పత్రాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ రెండు రోజుల పాటు సేవలు నిలిచిపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పనులు ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు మీసేవ కేంద్రాలకు వచ్చి తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. సర్వర్ పనులు పూర్తయిన వెంటనే సేవలను ఎలాంటి అంతరాయం లేకుండా అందుబాటులోకి తీసుకు రావ డానికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలి పారు. సేవలు పునఃప్రారంభం అయ్యే వరకు ప్రజలు సహనం పాటించాలని సూచించారు.

# శివాజీ మహారాజ్ విగ్రహ నిర్వహణ కరపత్రం ఆవిష్కరణ



**మిర్యాలగూడ ఏప్రిల్3 (నినాదం):** శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్వహణకు సంబంధించిన కరపత్రాలు పట్టణంలోని వాసవి నగర్లో గల ఎస్ పి ఆర్ స్కూల్ నందు హిందూ వాహిని ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ జిల్లా కార్య విభాగ్ నాగరాజు, విభాగ్ భౌతిక్ ప్రముక్ జనార్ధన్, పాల్గొని మాట్లాడుతూ శక్తి సమాజంలోనే హిందూ సమాజ చైతన్యం సాధ్యమవుతుందని, శివాజీ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ఆదర్శంగా తీసుకొని విగ్రహ ధర్మరక్షణకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విగ్రహ కమిటీ అధ్యక్షులుగా గంట సంతోష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ కార్యదర్శిగా కరుణాకర్ కోశాధికారిగా సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. అనంతరం హిందూ వాహిని కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపాల పురుషోత్తం రెడ్డి, ఉమాకర్ రెడ్డి, శ్రీనివాస్, సోమలింగం,సుధాకర్, రమేష్, బంటుగిరి, వెంకటేశ్వర్లు, నరేందర్, హిందూ వాహిని ప్రముఖులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



**మిర్యాలగూడ ఏప్రిల్3 (నినాదం) :** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీన పరచుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం తడకమళ్ళ గ్రామ శివారులోని మూసి వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బంది తడకమళ్ళ గ్రామ శివారులో రెండు ట్రాక్టర్లు ఇసుక నింపుకొని తడకమళ్ళ గ్రామం వైపు నుండి కోడెబండ తండా వైపుకు వెళుతూ ఉండగా అట్టి ట్రాక్టర్లను ఆపి ట్రాక్టర్ డ్రైవర్లు యొక్క వివరాలు ట్రాక్టర్ల నెంబర్లను పరిశీలించగా మొదటి ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ పేరు సిలువేరు ఆదినారాయణ తండ్రి జానయ్య నివాసం తడకమళ్ళ అని అట్టి ట్రాక్టర్ నెంబరు TS 05 UC 5148 & TS 05 UC 5147 గా కలదు రెండవ ట్రాక్టర్ డ్రైవర్ అల్వాల నాగరాజు తండ్రి మురారి నివాసం తడకమళ్ళని మరియు ఓనర్ పేరు చిన్నగాని వెంకటేశ్వర్లు తండ్రి ఎల్లయ్య నివాసం తడకమళ్ళ అని అట్టి ట్రాక్టర్ నెంబరు TG 05 E 2550 నెంబర్ లేని ట్రాలీ గా కలవు అట్టి ట్రాక్టర్లను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి ట్రాక్టర్ డ్రైవర్ల పైన మరియు ఓనర్ల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలో పార్కింగ్ సమస్య తీవ్రం

అత్యవసర సేవలకు అడ్డంకులు.. ప్రజల ఆందోళన
పట్టించుకోని అధికారులు




**నల్లగొండ ప్రతినిధి3 (నినాదం) :** మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ ప్రాంతంలో పార్కింగ్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ఈ ప్రాంతంలో అనేక ప్రైవేట్ మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉండటంతో, రోగులు మరియు వారి బంధువులు అధిక సంఖ్యలో వాహనాలతో రావడం జరుగుతోంది. అయితే, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రహదారుల రెండువైపులా వాహనాలు నిలిపివేయడం వల్ల రహదారి పూర్తిగా ఆక్రమించబడు తోంది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వాహనాలు ఆసుపత్రుల వద్దకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కొన్నిసార్లు రోగులను ఆసుపత్రి వరకు నడిచే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది రోగుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతోంది. అదేవిధంగా, ఈ ప్రాంతంలో ఉన్న చిల్డ్రన్స్ ఆసుపత్రులు కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఎప్పుడైనా అగ్ని ప్రమాదం వంటి అనుకోని సంఘటనలు జరిగితే, అగ్నిమాపక సిబ్బంది వాహనాలు లోపలికి చేరుకోవడం అసాధ్యమయ్యే పరిస్థితి ఉంది. ఇది ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారింది. స్థానిక ప్రజలు మరియు రోగుల కుటుంబ సభ్యులు ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, పార్కింగ్ సదుపాయాలు కల్పించడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం, అవసరమైతే నో పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పట్టించుకోండి

చిరు వ్యాపారుల బాధలను తీర్చండి
కాంట్రాక్టర్ జేబులు నింపే పనులు మానుకోండి
రేణుక అక్షరం మహిళ డిమాండ్



**మణుగూరు ఏప్రిల్ 3 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి తీవ్రస్థాయిలో ఆరోపించింది. శుక్రవారం మణుగూరులో పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ మాట్లాడుతూ......... మార్కెట్ యార్డులో నిర్మాణం పనులు ప్రారంభమై సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని, అవి నేటికీ అందుబాటులోకి రాకపోవడంతో పట్టణంలో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆమె ఆరోపించారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులు తూతూ మంత్రంగా పనులు అసంపూర్తిగా నిర్వహించి తప్పించుకుంటున్నారే తప్ప పనులను పూర్తిగా నిర్మించడం లేదని ఆమె ఆరోపించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన పనులతో ప్రజలకు దక్కాల్సిన ప్రయోజనాలు లభించడం లేదని ఆమె ఆరోపించారు. పనులు చేపట్టిన గుత్తేదారు పూర్తి చేయకుండానే మరోచోట సైడ్ డ్రైన్ వాల్, సీసీ రోడ్లు పనులు అప్పగించడం ఇది ఎంతవరకు సమంజసం అధికారులే తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్లపైనే ఎండలో ఎన్నో కష్టాలు ఓర్చి చిరు వ్యాపారులు అష్ట కష్టాలు పడాల్సి వస్తుందని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మణుగూరు మున్సిపాలిటీలో తలపెట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులు పూర్తిగా కాకుండా ఆ పనులు నిర్వహించిన వారికి మరోచోట పనులు కేటాయించకూడదని ఆమె అధికా రులను డిమాండ్ చేశారు. మణుగూరులో ఇంటిగ్రేటెడ్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ ఆ పనులు అక్కడే నిలిపివేసి బినామీల ద్వారా మరో కాంట్రాక్టర్ పనులు దక్కించుకుంటున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తతంగమంతా అంతా మున్సిపాలిటీ అధికారులకు తెలిసిన చూసి చూడనట్టు వదిలేయడం సరైన విధానం కాదని ఆమె ఆరోపించారు. మార్కెట్ యార్డులో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు ద్వారా యాడ్ మొత్తం క్రమక్రమంగా శిధిలావస్థకు చేరుకుంటుందని ఆమె ఆరోపించారు. కాంట్రాక్టులకు సిమెంట్ స్టాక్ పాయింట్ కి, కొబ్బరి చెప్పులు ఎండబోసుకునేందుకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి నిలిచిపోయిన పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందని ఆమె డిమాండ్ చేశారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఆ పనులు పూర్చేయకుండా అసంపూర్తిగా వదిలేసిన గుత్యదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజాధనం దుర్వినీ యోగం అవుతున్న క్రమంలో తక్షణ చర్యలు తీసుకున్నట్లయితే మునిసిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు.

డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

# వేడుకలు జయప్రదం చేయాలి

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం) :** డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లో ప్రభుత్వ పరంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 05-04-2026 తేదీన ఉదయం 10:00 గంటలకు డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయుటకు జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# మృతుని కుటుంబానికి చేయూత



**మహాదేవపూర్ ఏప్రిల్3 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయిపేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తిప్పనపల్లి రమేష్ కుటుంబా నికి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ ఆధ్వర్యంలో చేయూతను అందిం చారు. మృతుని కుటుంబానికి బియ్యంతో పాటు నిత్యవసర సరుకు లను అందజేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాంతయ్య, కల్లురి వెంకట్, లంగారి లక్ష్మయ్య, దుర్గం నల్లగొండ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం




ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతేకాకుండా, వీటిని నిర్మూలించ డానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి. ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలి పోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం. భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. మరోవైపు, గనుల తవ్వకం కూడా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతే కాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. జీవ వైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మందుపాతరల గురించి అవగాహన పెంచుకోవడం, ఈ సమస్యపై పోరాడటానికి కలిసి రావడం చాలా అవసరం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...9440595494**

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా?

సంపాదకీయం

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్□'ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలో వి□టర్ల దూరంలోని డిగో గార్షియా వి□ద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నా డంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎలఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్చిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంత□ప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా`ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా`ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా`ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# అద్దం పగిలితే సత్యం మారదు!

ప్రస్తుత డిజిటల్ యుగంలో భావప్రకటనా స్వేచ్ఛ ఒక కీలక దశలో నిలిచివుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా 2023–2025 మధ్య కాలంలో సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరగడంతో పాటు, కంటెంట్ నియంత్రణ చర్యలు కూడా పెరిగినట్లు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న డేటా తెలియజేస్తోంది. 2021లో అమల్లోకి వచ్చిన ఐటి నియమాల అనంతరం, 2023–24లో టేక్‌డౌన్ అభ్యర్థనల సంఖ్య పెరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. అయితే ఈ చర్యలు జాతీయ భద్రత, అపోహల నియంత్రణ, చట్టపరమైన బాధ్యతల అమలు కోసం అవసరమని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. మరోవైపు, జర్నలిజం వర్గాలు విమర్శ స్వరాలపై ప్రభావం పడే అవకాశాన్ని ప్రస్తావిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని భావిస్తే, నియంత్రణలు కూడా చట్టబద్ధ పరిమితుల్లో ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### జర్నలిజం 'క్లీన్ బౌల్డ్' అవుతోందా?

ఐటి చట్టం 2000లోని సెక్షన్ 69A ప్రకారం, ప్రభుత్వం నిర్దిష్ట పరిస్థితుల్లో కంటెంట్‌ను నిరోధించే అధికారాన్ని వినియోగిస్తోంది. పార్లమెంట్‌లో వివిధ సందర్భాల్లో వెల్లడించిన సమాచారం ప్రకారం, కొంత సంఖ్యలో యూనిఫామ్ రిసోర్స్ లోకేటర్ లు, సోషల్ మీడియా లింకులు బ్లాక్ చేయబడ్డాయి. 'సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్' వంటి సంస్థలు గత కొన్నేళ్లలో బ్లాకింగ్ ఆదేశాల పెరుగుదలపై విశ్లేషణలు విడుదల చేశాయి. అధికార వర్గాలు ఈ చర్యలు దేశ భద్రత, చట్టపరమైన అవసరాల దృష్ట్యా తీసుకున్నవేనని చెబుతున్నాయి. అయితే డిజిటల్ మీడియా వర్గాలు అకౌంట్ నిలిపివేతలు, ఆదాయంపై ప్రభావం వంటి అంశాలను ప్రస్తావిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో చర్యల వివరాలు పూర్తిగా వెల్లడించకపోవడం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ నేపథ్యంలో నియంత్రణలు అవసరమా, లేక అవి మితిమీరుతున్నాయా అన్నది సమతుల్య చర్చకు అంశంగా మారింది.

### నవ్వు కూడా నియంత్రణలోకేనా?

వ్యంగ్యం, హాస్యం వంటి కంటెంట్‌పై కూడా నియంత్రణ చర్యలు పెరుగుతున్నాయనే చర్చలు ఇటీవలి కాలంలో వినిపిస్తున్నాయి. కొన్ని సోషల్ మీడియా అకౌంట్‌లపై తీసుకున్న చర్యలు ఈ అంశాన్ని ముందుకు తెచ్చాయి. అధికార వర్గాలు ద్వేష ప్రసారం, అపోహల నియంత్రణ కోసం చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నాయి. మరోవైపు, కంటెంట్ క్రియేటర్లు మాత్రం 'సెల్ఫ్ సెన్సార్‌షిప్' పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీడియా సంస్థలు విమర్శ స్వేచ్ఛను పరిరక్షించాల్సిన అవసరాన్ని పలు సందర్భాల్లో ప్రస్తావించాయి. హాస్యం, వ్యంగ్యం సమాజంలో లోపాలను ప్రతిబింబించే సాధనాలుగా పరిగణించబడతాయి. ఇవి పూర్తిగా నియంత్రణలోకి వెళ్తే సృజనాత్మకతపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. అదే సమయంలో బాధ్యతాయుత కంటెంట్ సృష్టి కూడా అంతే ముఖ్యమని గుర్తించాల్సిన అవసరం ఉంది.

### మీడియా స్వేచ్ఛపై 'లొల్లి'.. నిజమెంత? !

భారత మీడియా స్వేచ్ఛపై 'రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్' 2025 సూచీ, 31 మార్చి 2026 నాటి అంతర్జాతీయ నివేదికలు నియంత్రణల పై ప్రశ్నలు లేవనెత్తగా, ప్రభుత్వ వర్గాలు వీటిని తోసిపుచ్చాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కాపాడటంలో న్యాయవ్యవస్థ నిరంతరం కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా 2015 నాటి 'శ్రేయా సింఘాల్', 2017 'పుట్టస్వామి' తీర్పులు, 2023లో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు స్వేచ్ఛకు, గోప్యతా హక్కుకు రక్షణ కవచాలుగా నిలిచాయి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ వినియోగదారుల దేశంగా భారత్ ఎదుగుతున్న తరుణంలో, న్యాయపరమైన తీర్పులు ప్రజాస్వామ్య సమతుల్యతను కాపాడుతున్నాయి. చట్టబద్ధమైన నియంత్రణలు ఉన్నప్పటికీ, పౌరుల హక్కుల రక్షణకు పారదర్శక విధానాలు అవసరమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ఠను నిలపడంలో చెక్ అండ్ బ్యాలెన్స్ వ్యవస్థే ప్రధాన ఆధారం.

### ప్రజాస్వామ్యం – మనందరి బాధ్యత

ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, బాధ్యత రెండూ సమానంగా ముఖ్యమైనవి. ప్రభుత్వం చట్టాల అమలులో పారదర్శకతను పాటించాలి. అదే సమయంలో మీడియా, డిజిటల్ కంటెంట్ సృష్టికర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. విమర్శను అంగీకరించడం, దానిని సరిదిద్దుకునే అవకాశంగా చూడడం ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుంది. పౌరులు తమ హక్కులను తెలుసుకొని చైతన్యంతో స్పందించడం కూడా అంతే అవసరం. భిన్న అభిప్రాయాలకు స్థానం ఉండటం ఆరోగ్యకర సమాజానికి సూచిక. సత్యాన్ని ప్రతిబింబించే అద్దం పగిలినా, సత్యం మారదు. అది మరింత స్పష్టంగా కనిపించాలంటే స్వేచ్ఛా వాతావరణం అవసరం. భావి తరాలకు సమతుల్యమైన ప్రజాస్వామ్యాన్ని అందించడం మనందరి బాధ్యత.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

## యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

### ఎప్‌స్టీన్ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ

వాషింగ్టన్ : యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబందించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను అమెరికా న్యాయవ్యవస్థ డోజ్ జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు స□ష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

## కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

### డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్
### పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన

కువైట్ సిటీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్`అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది క షి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్`అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్`అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్`అహ్మదీ ర్ఫి నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

## ఆఫ్ఘన్ కొండల నుండి మన అరిటాకు దాకా

## క్యారెట్ ప్రస్థానం - ప్రయోజనం




### ఆరోగ్యానికి వారధి.. ఆర్థికతకు సారథి: 'ప్రపంచ క్యారెట్ దినోత్సవం' ఏప్రిల్ 4...ప్రపంచ క్యారెట్ దినోత్సవం'

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకునే "అంతర్జాతీయ క్యారెట్ దినోత్సవం" కేవలం ఒక కూరగాయకు ఇచ్చే గౌరవం మాత్రమే కాదు; అది మానవ ఆరోగ్యం, వ్యవసాయ వైవిధ్యం మరియు ఆర్థిక సుస్థిరత కలబోసిన ఒక గొప్ప చైతన్య ఉద్యమం. సాధారణంగా మన వంటగదిలో, సలాడ్ ప్లేట్లలో కనిపించే ఈ నారింజ రంగు దుంప వెనుక వేల ఏళ్ల చరిత్ర, అద్భుతమైన పోషక రహస్యాలు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే గణాంకాలు దాగి ఉన్నాయి. ఒక చిన్న మొక్క వేరుగా ప్రారంభమై, నేడు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 40కి పైగా దేశాల్లో ఒక పండుగలా జరుపుకునే స్థాయికి క్యారెట్ చేరుకోవడం వెనుక ఉన్న పరిణామ క్రమం అత్యంత ఆసక్తికరం.

క్యారెట్ యొక్క పూర్వాపరాలను పరిశీలిస్తే, దీని జన్మస్థలం మధ్య ఆసియాలోని పర్వత ప్రాంతాలు, ముఖ్యంగా నేటి ఆఫ్ఘనిస్తాన్‌గా చరిత్రకారులు మరియు శాస్త్రవేత్తలు ధృవీకరిస్తున్నారు. సుమారు 5,000 ఏళ్ల క్రితమే క్యారెట్ ఉనికిలో ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అయితే, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ప్రాచీన కాలంలో క్యారెట్‌లు మనం నేడు చూస్తున్న నారింజ రంగులో ఉండేవి కావు. అవి ముదురు ఊదా (Purple), పసుపు మరియు తెలుపు రంగుల్లో ఉండేవి. అప్పట్లో వీటిని ఆహారం కంటే ఎక్కువగా ఔషధ గుణాల కోసమే పండించేవారు. రోమన్లు మరియు గ్రీకులు క్యారెట్‌ను లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఔషధంగా (Aphrodisiac) భావించేవారు. 16వ శతాబ్దంలో నెదర్లాండ్స్ (డచ్) దేశస్థులు తమ రాజవంశీయులైన 'హౌస్ ఆఫ్ ఆరెంజ్' పట్ల గౌరవార్థం, వివిధ రకాల క్యారెట్లను సంకరణం చేసి, నేడు మనం చూస్తున్న నారింజ రంగు క్యారెట్‌ను సృష్టించారు. ఈ కొత్త రకం క్యారెట్ కేవలం రంగులోనే కాకుండా, తీపి రుచిలో మరియు అధిక పోషక విలువల్లో పాత రకాల కంటే మెరుగ్గా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది.

ప్రపంచ క్యారెట్ దినోత్సవ ఆవిర్భావం 2003లో జరిగింది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యూరప్‌లోని ఫ్రాన్స్, స్వీడన్, ఇటలీ మరియు రష్యా వంటి దేశాల ప్రతినిధులు ఈ ఆలోచనను ముందుకు తెచ్చారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రతి ఏప్రిల్ 4న క్యారెట్ పార్టీలు, వంటల పోటీలు మరియు రైతు సదస్సులు నిర్వహిస్తూ ఈ దుంప యొక్క ప్రాముఖ్యతను చాటిచెబుతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో పిల్లలకు క్యారెట్ ప్రాముఖ్యతను వివరించడం ద్వారా చిన్నతనం నుండే విటమిన్ లోపాలను నివారించే ప్రయత్నం జరుగుతోంది.

ఆరోగ్యపరంగా క్యారెట్‌ను 'సూపర్ ఫుడ్' అని పిలవడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. ఇందులో అత్యధికంగా ఉండే 'బీటా-క్యారోటిన్' అనే పిగ్మెంట్ శరీరంలోకి చేరగానే విటమిన్-A (రెటినాల్) గా మారుతుంది. ఒక మధ్యస్థ పరిమాణంలోని క్యారెట్ తింటే, శరీరానికి ఒక రోజుకు అవసరమైన విటమిన్-A లో 200 శాతానికి పైగా లభిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదికల ప్రకారం, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విటమిన్-A లోపం కారణంగా ఏటా లక్షలాది మంది చిన్నారులు రేచీకటి మరియు ఇతర కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యకు క్యారెట్ ఒక చవకైన మరియు సహజమైన పరిష్కారం. క్యారెట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడటమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే ఫైబర్ (పీచు పదార్థం) జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె జబ్బుల ముప్పును రాకుండా చేయడంలో క్యారెట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవలి కాలంలో జరిగిన పరిశోధనలు క్యారెట్‌లోని 'ఫాల్కరినాల్' అనే పదార్థం కొన్ని రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటుందని సూచిస్తున్నాయి.

వ్యవసాయ రంగంలో క్యారెట్ ఒక ప్రధాన వాణిజ్య పంటగా స్థిరపడింది. చైనా ప్రపంచంలోనే అతిపెద్ద క్యారెట్ ఉత్పత్తిదారుగా ఉండగా, భారతదేశం కూడా ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారతదేశంలో ఏటా సుమారు 1.5 మిలియన్ టన్నుల క్యారెట్ ఉత్పత్తి అవుతోంది. మన దేశంలో హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక మరియు తమిళనాడు (ముఖ్యంగా ఊటీ ప్రాంతం) రాష్ట్రాల్లో క్యారెట్ సాగు విస్తృతంగా జరుగుతోంది. తక్కువ పెట్టుబడితో, 90 నుండి 120 రోజుల్లోనే పంట చేతికి రావడం వల్ల రైతులకు ఇది ఒక ఆశాజనకమైన పంటగా మారింది. నీటి వినియోగం తక్కువగా ఉండటం వల్ల వర్షాభావ ప్రాంతాల్లో కూడా రైతులు క్యారెట్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యారెట్ మార్కెట్ విలువ బిలియన్ డాలర్లలో ఉండటం దీని ఆర్థిక ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

ఆర్థికంగా చూస్తే, క్యారెట్ కేవలం తాజా కూరగాయగానే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విప్లవం సృష్టిస్తోంది. క్యారెట్ జ్యూస్, డీహైడ్రేటెడ్ క్యారెట్ చిప్స్, క్యారెట్ పౌడర్ వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో భారీ డిమాండ్ ఉంది. ముఖ్యంగా శిశువుల ఆహార తయారీలో (Baby Food) క్యారెట్ ప్రధాన ముడిసరుకు. సౌందర్య సాధనాల పరిశ్రమలో కూడా క్యారెట్ ఆయిల్ మరియు క్యారెట్ ఎక్స్‌ట్రాక్ట్‌లను విరివిగా ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో క్యారెట్ ఆధారిత ఉత్పత్తుల విక్రయాలు ఏడాదికి 10 శాతం వృద్ధిని నమోదు చేస్తున్నాయి, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరియు ఉపాధి కల్పనకు ఎంతో దోహదపడుతోంది.

సాంస్కృతిక వారసత్వంలోనూ క్యారెట్‌కు విడదీయలేని బంధం ఉంది. భారతదేశంలో శీతాకాలం వచ్చిందంటే చాలు 'గాజర్ కా హల్వా' లేని వేడుక ఉండదు. అలాగే పాశ్చాత్య దేశాల్లో ఈస్టర్ పండుగ సమయంలో క్యారెట్ కేక్ ఒక సంప్రదాయ వంటకంగా కొనసాగుతోంది. జపాన్ వంటి దేశాల్లో క్యారెట్లను వివిధ ఆకృతుల్లో కోసి అలంకరణకు (Garnish) ఉపయోగిస్తారు. పర్యావరణపరంగా పరిశీలిస్తే, క్యారెట్ సాగు భూమిలోని పోషకాలను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. అయితే, పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా రసాయన ఎరువుల వాడకం పెరగడం పట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ప్రస్తుతం 'ఆర్గానిక్ క్యారెట్' సాగుకు ఆదరణ పెరుగుతోంది.

ముగింపుగా, అంతర్జాతీయ క్యారెట్ దినోత్సవం అనేది ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుతమైన వరాన్ని గుర్తించే సందర్భం. కేవలం రుచి కోసం కాకుండా, మన కంటి చూపును కాపాడుకోవడానికి, గుండె ఆరోగ్యాన్ని భద్రపరుచుకోవడానికి మరియు క్యాన్సర్ వంటి మహమ్మారులను ఎదుర్కోవడానికి క్యారెట్ ఒక శక్తివంతమైన ఆయుధం. రైతుల ఆదాయాన్ని పెంచడంలో, పారిశ్రామిక వృద్ధికి ఊతమివ్వడంలో మరియు ప్రపంచ ఆకలిని తీర్చడంలో ఈ చిన్న దుంప పోషిస్తున్న పాత్ర అనన్యం. ఏప్రిల్ 4న మనం చేసే క్యారెట్ వేడుక మన ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు వేసే ఒక బలమైన పునాది. ప్రతి రోజూ క్యారెట్‌ను మన ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా మనం ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడమే కాకుండా, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు. ఇటువంటి దినోత్సవాలు ప్రజల్లో అవగాహనను పెంచి, సమతుల్య ఆహారం వైపు సమాజాన్ని నడిపించడంలో దిక్సూచిగా నిలుస్తాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

### రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నారు
### మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల :

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన వి డియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన వి డియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆరఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి క□తజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆరఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆరఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆరఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



# సీఆర్ పాటిల్.. ఇదేమి ఖాతిల్...?

**కాళేశ్వరంలో మేడిగడ్డ ఒక భాగమే..!**
**లక్ష కోట్లు ఎట్లా కొట్టుకుపోయాయి..?**
**కేంద్ర మంత్రికి జీవన్‌రెడ్డి కౌంటర్**



**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 3 నినాదం :** పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్లు కొట్టుకు పోయింది అని అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్‌లు ఒక భాగం మాత్రమే ఇది తెలియకుండా లక్ష కోట్లు కొట్టుకుపోయాయి అనడం అర్థంˆహితము అన్నారు. జల వనరుల శాఖ మంత్రిగా ప్రాజెక్టుపై అవగా హన లేకుండా మాట్లాడడం విచారకరమన్నారు.మూడు బ్యారేజ్ లు పునరు ద్ధరిం చాలంటే 500 వందల కోట్లు మాత్రమే అయ్యే అవకాశం ఉందˆన్నారు. ప్రాణహిత నది జలాలను వినియోగించునేవిధముగా ప్రభుత్వం ఆలోచిం చడం లేద న్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తుమ్మడి హేట్టి వద్ద 152 మీటర్ల నిర్మాణం చేసి, ఒక లిఫ్ట్ ద్వారా ఎల్లం పల్లికి నీటిని తరలించాలని ప్రయత్నం చేస్తే, 152 మీటర్లు మహారాష్ట్ర అంగీకరిం చలేదన్నారు.

**మేడిగడ్డ పిల్లర్లు కుంగి రెండేళ్లు.!**

100 మీటర్ల దిగువన మేడిగడ్డ, అన్నారం సుందిల్ల నిర్మాణం చేసి, వినియోగంలోకి తీసుకువచ్చిన, నిర్మాణ లోపమా.నిర్వహణ లోపమా కారణం ఏదైనా.. పిల్లర్లు కుంగి పోయి,రెండేళ్లు గడిచిపోయాయి. అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకే కాదు యావత్ రాష్ట్రానికి ఆధారంఅన్నారు.

**మూసి ప్రక్షాళనకు ప్రాణహిత ఆధారం..!**

హైదరాబాద్ దాహార్తి తీర్చడంతో పాటు, పారిశ్రామిక అవసరాలకు,ముసి ప్రక్షాళన కూడా ప్రాణహిత పై ఆధార పడబోతున్నామన్నారు.కడెం, ఎస్ ఆర్ ఎస్ పి నుండి 100 టీ ఎం సి లు నీటి లభ్యత ఉండే అవకాశం ఉందన్నారు.

**అదృష్టం కొద్ది వాతావరణం అనుకూలంగా ఉంది.**

ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మడి హేట్టి బ్యారేజ్ తవ్విన కాలువలను రీ డిజైన్ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో కూడా చేర్చిందన్నారు.యావత్ తెలంగాణకు ఆధారమైన ప్రాణహిత నది జలాలను వినియోగించుకు నేందుకు కనీసం డిజైన్ కూడా రూపొందించలేదన్నారు.

**బడ్జెట్‌లో కేవలం 152 కోట్లు మాత్రమే..!**

నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక సమర్పించి ఏడాది గడుస్తున్న, మేడిగడ్డ పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకో లేదన్నారు.మేడిగడ్డ కాంట్రాక్టర్ మరమతు చేసే బాధ్యత ఉందన్నారు . కాంట్రాక్టర్ మరమతు చేయనట్లయితే రాష్ట్ర ప్రభుత్వమే మరమతులు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. మేడిగడ్డ పునరుద్ధరణ పై ప్రభుత్వం ఏం ఆలోచన చేస్తుందన్నారు.మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల మూడు బ్యారేజ్ ల నిర్మాణ వ్యయం 8 వేల కోట్లు మాత్రమే అన్నారు.

**కిషన్ రెడ్డి వ్యవహారం దురదృష్టకరం..!**

కిషన్ రెడ్డి విమర్శనాత్మకంగా చూడడమే తప్పా నిర్మాణాత్మకంగా నీటిని వినియోగించుకునేల ఆలోచించకపోవడం దురదృష్టకరమన్నారు. వాతావర ణం అనుకునించకుంటే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు..

**మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ప్రజల సొత్తు..!**

ఎస్ ఎల్ బి సి కుంగిపోయి, కార్మికులు మృతి చెందారు.. అది వదిలేస్తారా..?నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ ఆలోచన చేస్తున్నారు కదా.. అని ప్రశ్నించారు ప్రభుత్వం మేడిగడ్డ పునరుద్ధరణ గురించి ఎందుకు ఆలోచించడం లేదన్నారు.విమర్శ ఒక భాగం మాత్రమే కావాలి.. విమర్శనే జవాబు కాదన్నారు.మేడిగడ్డ పునరుద్ధరించాలని, వినియోగంలోకి తీసుకు రావాలని ఆలోచించాలన్నారు.రాబోయే రెండేళ్ల లో తు మ్మ డి హెట్టీ వద్ద బ్యారేజ్ నిర్మాణం సాధ్యం కాదన్నారు.మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకపోతే దాదాపు 18 లక్షల ఎకరాలు, హైదరాబాద్ పారిశ్రామిక అవసరాలు తీరేదేలా....అని ప్రశ్నించారు మేడిగడ్డ అన్నారం సుందిల్ల పునరుద్ధరణ చేపట్టకపోవడంతో..మన నీళ్లు పోలవరం ప్రాజెక్ట్ కు చేరుకున్నాయి అన్నారు.నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా పునరుద్ధరణ చేపట్టకపోతే తెలంగాణ సమాజం క్షమించదన్నారు.తక్షణమే ప్రభుత్వం మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి అని ప్రభుత్వానికి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**రెండేళ్లలోనే ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..!**

గతంలో మార్పు రావాలి.. కెసిఆర్ పోవాలి అని పదేళ్ల తర్వాత ప్రజల్లో మార్పు వస్తే ఇప్పుడు పరిస్థితి మారింది. రెండేళ్లలో ఇప్పుడు మార్పు రావాలి రేవంత్ రెడ్డి పోవాలి అనే పరిస్థితి వచ్చిందన్నారు.ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకవడం, పునరుద్ధరించపోవడం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు.ఏ పార్టీలో చేరాలనేది అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాను అన్నారు.

**బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు నా పై ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు.**

గంగారెడ్డి నీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపిన తర్వాత అమలు చేయలేదు.కారణం ఏదైనా నా సహచరుడిని కోల్పోయాను.అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభిమానులు సహచరులు పాల్గొన్నారు.





## రాజగోపాల్ రెడ్డి మీద అసత్య ప్రచారాలు
# అనుచిత వ్యాక్యలు చేస్తే తొక్కినార తీస్తాం

**నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ తో కొట్లాడి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ను తీసుకొచ్చిందే కోమటిరెడ్డి బ్రదర్స్**
**10 యేండ్లు అధికారంలో ఉండి కూడా ఒక పైసా నిధులు ఇవ్వని నీచులు మీరు**
**ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత కోమటిరెడ్డి బ్రదర్స్ దే**
**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి**

**మునుగోడు, ఏప్రిల్ 3 (నినాదం):** ఇటీవల కాలంలో టిఆర్ఎస్ మోచేతి నీళ్లు తాగే కొంతమంది చెంచా గాళ్లు సోషల్ మీడియాలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పైన అసత్య ఆరోపణలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని.. రాజగోపాల్ రెడ్డి పైన అసత్య ఆరోపణలు అవాకులు చవాకులు పేలితే తొక్కి నార తీస్తామని హెచ్చరించారు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి...నాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ని బ్రతిమాలి తమ ప్రాంతానికి సాగు నీరు అందించాలని దూర దృష్టితో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును తీసుకొచ్చిన ఘనత కోమటిరెడ్డి బ్రదర్స్ దే అని గుర్తు చేశారు.. పది సంవత్సరాలు అధికారం వెలగబెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వకుండా తమ నీచపు బుద్ధిని చాటుకుందని... ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసారన్నారు... బ్రాహ్మణ వెల్లల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని గ్రామాలకు నీటిని తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న రాజగోపాల్ రెడ్డి పైన అబద్ధపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు... గత వేసవిలో తన సొంత నిధులతో కాలువలు తవ్వించి పులిపలుపుల చెరువులోకి నీటిని తీసుకొచ్చిన ఘనత రాజగోపాల్ రెడ్డి దే నన్నారు... మునుగోడు నియోజకవర్గంలో కమిషన్ల కోసం రిజర్వాయర్ల కట్టలు కట్టి వదిలేసి పోతే ఆ రిజర్వాయర్లకు ఎదుల నుండి నీటిని తీసుకొచ్చే విధంగా 1800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు... తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో పేదలకు కోట్ల రూపాయలు ఖర్చు చేసి సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారన్నారని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి పైన నిందలు వేయడం సరైనది కాదని, ఖబర్దార్ గుర్తుపెట్టుకోండి అంతకంత అనుభవిస్తారని తెలియజేశారు. మునుగోడు మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మండల నాయకులతో కలిసి మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.165 మంది లబ్దిదారులకు 48,37,500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఖమ్మం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యమంత్రి సహాయనిధుల చెక్కులు గాని, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు గాని ఎంతో పారదర్శకత్వం తో పార్టీలకతీతంగా అందిస్తున్న గొప్ప మానవతావాది అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నేత నరేష్ రెడ్డి



**అమరచింత, ఏప్రిల్3 (నినాదం):** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను తెలంగాణ ఉద్యమ నేత మరెడ్డి నరేష్ రెడ్డి శుక్రవారం కొడంగల్ లో కలిశారు. కొడంగల్ లో జరిగిన బహిరంగ సభకు హరీష్ రావు హాజ రు కాగా నరేష్ రెడ్డి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లా డుతూ తెలంగాణ ఉద్యమ సమ యం లో మరిడి నరేష్ రెడ్డి విద్యార్థి నేతగా ఎంతో స్ఫూర్తినిచ్చారని ఉద్యమం లో నరేష్ రెడ్డి చేసిన కృషి మరువలేమ న్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నరేష్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. అనంతరం నరేష్ రెడ్డిని హరీష్ రావు అభినందించి సన్మానించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి, ఏప్రిల్ 3 (నినాదం) :** మండల కేంద్రం లో శుక్రవారం జరిగిన వివిధ శుభ కార్యాలలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని వధూవరుల ను వధూవరులను ఆశీర్వదిం చారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, జిల్లా నాయ కులు బొడ్డు గోపాల్, భాస్కర్ శర్మ , ఎల్లంకి చంద్రశేఖర్, ఉప్పల యాదయ్య, మైనార్టీ నాయకులు ఎండి. ఖలేద్, నల్ల శంకర్,ఎండి. జాఫర్, నాగటి వెంకటేష్, సిద్దే కోటి, తదితరులు ఉన్నారు.

## పెబ్బేరు విద్యార్థినికి కరాటేలో గోల్డ్ మెడల్



పెబ్బేరు ఏప్రిల్3 (నినాదం): పెబ్బేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన విద్యార్థిని అక్కి అక్షర కరాటే క్రీడలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఓపెన్ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్–2026 పోటీల్లో ఆమె పాల్గొని ఈ విజయాన్ని అందుకుంది. ఈ పోటీల్లో పెబ్బేరు ప్రాంతానికి చెందిన అక్కి పృథ్వీరాజ్, ప్రశాంతి కుమార్తె అయిన అక్షర అద్భుత ప్రదర్శన చేసి ప్రత్యర్థులను ఓడించి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మాస్టర్లు ప్రదీప్, సురేష్ మాట్లాడుతూ అక్షర కష్టపడి సాధన చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. విద్యార్థిని గోల్డ్ మెడల్ సాధించడం పట్ల పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## శివరాజును పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్3 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని 28వ వార్డులో ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న శివరాజు ను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శిం చారు. శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ మంత్రి వెంట జోహెబ్ హుస్సేన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు



N NADAM CINEMA

## ఒత్తిడిని తట్టుకునే చిట్కాలతో ముందుకు సాగుతా: శ్రీలీల

పాత్రలో లీనమవడం ఎంత ముఖ్యమో, దానినుంచి బయటకు రావడం కూడా అంతే ముఖ్యం. షూటింగ్ ఒత్తిడి నుంచి బయటపడటానికి నేను కొన్ని చిన్నచిన్న అలవాట్లను చేసుకున్నాను. సంగీతం వినడం, కాసేపు ఒంటరిగా గడపడం, కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడటం వంటివి నాకు ఉపశమనాన్ని ఇస్తాయని నటి శ్రీలీల తన అనుభవాలను పంచుకున్నారు. ఫ్రెండ్స్‌తో చిట్‌చాట్ చేయడం నాకు రిలీఫ్‌గా ఉంటుంది. నేను పని ఒత్తిడిని ఇంటికి తీసుకెళ్లకూడదని ప్రయత్నిస్తాను. ఒకవేళ పొరపాటున అలా జరిగినా, పైన చెప్పిన చిన్న చిన్న పద్ధతులు నన్ను మళ్లీ మామూలు స్థితికి తీసుకువస్తాయి. కొన్నిసార్లు పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం సర్దుబాటు చేసుకుంటూ ముందుకుసాగడమే ఏకైక మార్గం అని శ్రీలీల తెలిపారు. ప్రస్తుతం శ్రీలీల కోలీవుడ్‌లో బిజీగా మారింది. 'పరాశక్తి'తో తమిళనాట అడుగుపెట్టిన ఆమె ధనుష్‌తో కలిసి 'డీ55' (వర్కింగ్ టైటిల్)లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రానుంది. దీనితో పాటు అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల సిద్ధమవుతున్నారు.

## పాకెట్ నవల్ మూవీతో ఎంతో నేర్చుకున్నా

**నటి మాళవికా మోహనన్**



ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్‌మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంత కాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకో లేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది.



## వేసవిలో నవ్వుల వినోదం

**నీహారిక రాకాస చిత్రం**




కమిటీ కుర్రోళ్లు'తో నిర్మాతగా తన అభిరుచిని చాటారు నిహారిక కొణిదెల. ఇప్పుడు సంగీత్ శోభన్ కథానాయకుడిగా బలమైన ప్రచారంతో 'రాకాస' సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. వీరబాబు అలియాస్ వీరు (సంగీత్ శోభన్) తాను ప్రేమించిన అమ్మాయి కోసం అమెరికా నుంచి ఎంతో హుషారుగా ఊరికి తిరిగొస్తాడు. అయితే అప్పటి వరకూ తనని ఫోన్ కాల్స్‌లో కవ్విస్తూ, ముద్దు ముద్దుగా మాట్లాడిన ఆ అమ్మాయి మరొకరితో పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమైందని తెలుసుకుంటాడు. ఎలాగైనా ఆ పెళ్లిని ఆపాలని తన స్నేహితుడు బాలు (గెటప్ శ్రీను)తో కలిసి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. అందులో భాగంగా తనతో పాటు చిన్నప్పుడు కలిసి చదువుకున్న సుబ్బలక్ష్మి (నయన్ సారిక)నీ కలుస్తారు. చివరికి వీరు, సుబ్బలక్ష్మి మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఊరి సమీపంలోని రాక్షస కోట నరబలి కోరడం అక్కడ ఆనవాయితీ. మూడు సంకేతాల తర్వాత ఊరంతా కలిసి ఒకరి పేరుని ఖరారు చేస్తుంటారు. ఆ వ్యక్తిని కోటలోకి పంపుతారు. అలా చేస్తేనే ఊరికి మంచి జరుగుతుందని, లేదంటే బ్రహ్మ రాక్షసుడి కారణంగా ఊరంతా నాశనమవుతుందనేది స్థానికుల నమ్మకం. అయితే ఊహించని రీతిలో వీరు కోటలోకి వెళ్లాల్సి వస్తుంది. మరి కోటలోకి వెళ్లిన వీరు తిరిగొచ్చాడా? అతన్ని కాపాడేందుకు సుబ్బలక్ష్మి, బాలు ఏం చేశారు? ఇంతకీ ఆ కోటలో ఉన్న రాక్షసుడి చరిత్ర ఏమిటనే విషయాల్ని తెరపై ప్రదర్శిం చారు. ఒక కోట...అందులో భీకరమైన బ్రహ్మ రాక్షసి అనగానే ఎవరికైనా హారర్ నేపథ్యమే గుర్తొస్తుంది. ప్రచార చిత్రాలు కూడా అదే అభిప్రాయాన్నే కలిగిస్తాయి. కానీ, ఈ సినిమా భయపెట్టడం కంటే కూడా, ఫాంటసీ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ కథలో లీనం చేయడంపైనే ఎక్కు వగా దృష్టి పెట్టింది. హారర్ కామెడీతో కాకుండా, ఓ ఫాంటసీ కామెడీ కథగా దీనిని తీర్చిది ద్దారు. థియేట్రికల్ అనుభూతిని పంచేలా సాగే కోట నేపథ్యంలోని సన్నివేశాలు, ద్వితీయా ర్ధంలో కామెడీ సినిమాకి బలం. చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో చెప్పినట్టుగా సన్నివేశాలన్నీ చందమామ కథలా చిన్నారులకు నచ్చేలా ఉంటాయి.

## ఆది కొత్త సినిమా సైరాబాను

**క్లాప్ కొట్టిన నటుడు కిరణ్ అబ్బవరం**




టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సరికొత్త లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. అన్ని హద్దులను చెరిపేసే ఒక అందమైన ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముహూర్తపు సన్నివేశానికి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు రామ్ అబ్బరాజు మరియు సీనియర్ నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ మరియు జైన్స్ నాని చిత్ర స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఇక ఈ మొదటి షాట్‌కు దర్శకుడు యోగి దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కృష్ణకాంత్ పరుచూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తు న్నారు. ఫణి క్రిష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తోంది. శేఖర్ చంద్ర సంగీతాన్ని అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా ఛోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## ఓటీటీలోకి ఎస్ సరస్వతి మూవీ




వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వీయ దర్శక త్వంలో తెరకెక్కించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్. సరస్వతి'. గత నెల మార్చి 6న థియేటర్లలో విడుదలై ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి అడుగు పెట్టింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాలో వరల క్ష్మితో పాటు ప్రకాశ్ రాజ్, ప్రియ మణి, జీవా, మురళీ శర్మ, రావు రమేశ్, రాధికా శరత్‌కు మార్ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషిం చారు. కథ విషయానికి వస్తే, లక్ష్మి అనే ఓ అనాథ మహిళ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన కూతు రు 'ఎస్.సరస్వతి'ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంది. అయితే ఆగస్టు 15న తన కూతురిని స్కూల్లో దించి ఉద్యోగానికి వెళ్లిన లక్ష్మి.. ఆ తర్వాత తన కూతురు కనిపించడం లేదని, స్కూల్లోనే ఆమెపై అఘాయిత్యం జరిగిందని పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు విచారించగా అసలు అలాంటి పాపే ఆ స్కూల్లో లేదని తేలడంతో కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఇంతకీ ఆ పాప ఏమైంది, లక్ష్మి చెబుతున్నది నిజమా లేక ఇదంతా ఆమె భ్రమా అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సాగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు నేరుగా ప్రైమ్ వీడియోలో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.



## కొత్త మూవీని ప్రకటించిన సాయిదుర్గా తేజ్

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు సాయి దుర్గా తేజ్. తాజాగా ఆయన ఒక కొత్త మూవీని ప్రకటించారు. 'క' సినిమాతో విజయాన్ని అందుకున్న సుజీత్, సందీప్ ల దర్శకత్వంలో సాయిదుర్గా తేజ్ హీరోగా ఈ చిత్రం రానుంది. 'ఎస్‌డీటీ 19' వర్కింగ్ టైటిల్‌తో దీన్ని అధికారికంగా ప్రకటించారు. 'యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకు అందని శక్తులు.. అత్యంత శక్తిమంత ప్రయాణమిది' అని క్యాప్షన్‌తో దీనిపై పోస్ట్ పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ప్రస్తుతం సాయిదుర్గా తేజ్ 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు)తో బిజీగా ఉన్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి. దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. దీనిపై ఇటీవల ఈ హీరో మాట్లాడుతూ.. బ్రో' తర్వాత ఖరారైన నా రెండు సినిమాలు ఆగిపోయాయి. ఆ తర్వాత ఇందులో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా కోసం నా సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా కష్టపడుతున్నా. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా నా కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని అన్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787